## ఎన్నిక కమిషన్ ఆదేశాలకనుగుణంగా తనిఖీలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య**


కలెక్టర్ శివలింగయ్య

జనగామ చౌరస్తా, అక్టోబర్ 18 : శాసన సభ ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమల్లో భాగంగా జిల్లాలో అక్రమ నగదు, మద్యం రవాణాపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో రూ.40 లక్షల 500 నగదు, 9.9 గ్రాముల బంగారం, 770 గ్రాముల వెండి, అక్రమంగా నిల్వ చేసిన మద్యం 6903.35 లీటర్లతో పాటు 685 బెల్ట్ షాపులను సీజ్ చేసినట్లు శివలింగయ్య పేర్కొన్నారు. అదేవిధంగా పబ్లిక్ ప్రాపర్టీలో రాసిన ఎన్నికల ప్రచార వాల్ రైటింగ్, పోస్టర్లకు సంబంధించి 8,974 కేసులు, ప్రైవేట్ ప్రాపర్టీలో 13,286 కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# ప్రచారంలో కారు జోరు

- విపక్షాలు బేజారు..
- అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులకు అస్త్రాలు
- ఎన్నికల ప్రచారంలో జెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్న గులాబీపార్టీ



జనగామ, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ) : ప్రజా ఆశీర్వాద సభతో బీఆర్ఎస్ దూసుకెళ్తున్నది. జనగామ నియోజకవర్గంలో అందరికంటే ముందే ప్రచారం ప్రారంభించి హోరెత్తిస్తున్నది. జనగామ జిల్లాలో గులాబీపార్టీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో జెట్ స్పీడ్‌తో పరుగులు పెడుతుంటే కారు టాప్ గేర్‌లో లక్ష్యం వైపు దూసుకుపోతున్నది. కాంగ్రెస్ పార్టీలో గ్రూపుల పోరు, కుమ్ములాటలు సాగుతుంటే బీజేపీలో అభ్యర్థుల కరువు కనిపిస్తున్నది. జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఎన్నికల కదన రంగంలోకి దిగి ఇప్పటికే ఒక విడుత జనంలోకి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే అధినేత కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించగా, అప్పటి నుంచే గులాబీ అభ్యర్థులు రంగంలోకి దిగారు. నిత్యం జనంతో మమేకమవుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. తమను ఆశీర్వదిస్తే రాబోయే ఐదేళ్లలో నియోజకవర్గాలను మరింత అద్భుతంగా తీర్చిదిద్దుతామంటూ మద్దతు కూడగడుతున్నారు. జనగామ జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలకుగాను పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థులను ప్రకటించిన పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ జనగామ నియోజకవర్గ అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఖరారు చేసి జనక్షేత్రంలోకి పంపించారు. ఇప్పటికే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సన్నాహక సభలు, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులతో సమన్వయ సమావేశాలు నిర్వహించారు. ఈ నెల 16న జనగామలో నిర్వహించిన తొలి ప్రజా ఆశీర్వాదసభతో అధినేత కేసీఆర్ ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. మునుపెన్నడూ లేని విధంగా జనగామ సభకు జనం పొటెత్తడంతో పల్లా గెలుపు పక్కా అయింది. ఈ జనాన్ని చూస్తుంటే ఉమ్మడి జిల్లా సభలా అనిపిస్తుంది. ఇంత పెద్దఎత్తున జనం వచ్చి రాజేశ్వర్‌రెడ్డిని ఆశీర్వదించారు ఇక ఆయన లక్ష మెజార్టీతో గెలిచినట్టే లెక్క అంటూ అధినేత కేసీఆర్ నిండుసభలో స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జనగామలో నిర్వహించిన ఎన్నికల ప్రజా ఆశీర్వాద సభ సూపర్ సక్సెస్ కావడంతో జిల్లా గులాబీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపింది. దీనికితోడు టీ–పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య గులాబీకండువా కప్పుకోవడంతో బీఆర్ఎస్‌కు అదనపు బలం చేకూరింది. ఇప్పటికే పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్‌లో కడియం శ్రీహరి గెలుపు ఖాయం కాగా, జనగామలో సీఎం సభ తర్వాత పల్లా గెలుపు 'నల్లేరుపై నడకే' అన్నది స్పష్టం అవుతున్నది. జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ మూడు స్థానాలు కైవసం చేసుకొని 'తీన్‌మార్' మోగించబోతున్నది. ఎక్కడ చూసినా ప్రచార కార్యక్రమాలతో గులాబీ శ్రేణుల అభ్యర్థులు గ్రామాలను చుట్టేస్తుంటే విపక్ష పార్టీల్లో ఆ సందడి కనిపించడంలేదు.

**కేసీఆర్ రాకతో కొత్త ఉత్సాహం..**

జనగామ ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ రాకతో గులాబీ క్యాడర్‌లో కొత్త ఉత్సాహం నెలకొన్నది. సభాస్థలికి సమీపంలోని గ్రామాలు, మండల కేంద్రాల నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు కాలినడకన సైతం కేసీఆర్ ప్రసంగాన్ని వినేందుకు పోటెత్తారు. కార్యకర్తలు, అభిమానులు సొంత ద్విచక్ర వాహనాలు, సొంత వాహనాల్లో వచ్చి కేసీఆర్‌కు జేజేలు పలికారు. లంబాడీ, గుస్సాడీ, కోయ, చిందుయక్ష గానం, ఒగ్గుడోలు వంటి వివిధ కళా రూపాలను ప్రదర్శిస్తుసూ కళాకారులు తరలివచ్చారు. మరోపక్క జనగామ సభ ఊహించిన దానికంటే సూపర్ డూపర్ సక్సెస్ కావడంతో అటు నాయకులు, ఇటు గ్రామస్థాయి టీఆర్ఎస్ కార్యకర్తల్లో నయా జోష్ నెలకొంది. వరాల జల్లు కురిపిస్తారని..కొత్తగా అభివృద్ధి ఫలాలు ప్రకటిస్తారని ఎప్పటి నుంచో ఎదురుచూసిన జిల్లా ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ చేర్యాల రెవెన్యూ డివిజన్, జనగామకు నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలు సహా ఐటీ, ఇండస్ట్రీయల్ కారిడార్లు వస్తాయని శుభవార్తలు వినిపించడంతో ప్రజలు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా దేవాదులను పూర్వ వరంగల్ జిల్లాకు అంకితం చేసి వచ్చే ఏడాదిలోగా ప్రతి ఎకరాకు సాగునీరు అందించడం సహా మల్లన్నసాగర్ నుంచి తపాస్‌పల్లికి కాళేశ్వరం నీళ్లు వస్తే జనగామ నెత్తిన కుండపెట్టినట్లేనని.. ఎక్కడ కరువొచ్చినా జనగామకు ఢోకా ఉండదన్న భరోసా కల్పించిన కేసీఆర్ ప్రసంగం రైతుల్లో ఆనందాన్ని నింపింది. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతుబంధు ఎకరానికి రూ.16 వేలకు వచ్చే ఐదేండ్లలో క్రమంగా పెంపు, సౌభాగ్యలక్ష్మి పేరుతో బీపీఎల్ కుటుంబాలకు చెందిన అర్హులైన మహిళలకు కొత్తగా నెలకు రూ.3వేల గౌరవ భృతి, అర్హులైన పేద కుటుంబాలు, అక్రిడెటెడ్ జర్నలిస్టులకూ రూ.400కే వంట గ్యాస్ సిలిండర్, కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా రూ.15 లక్షలు, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు రూ.15 లక్షల వరకు నగదు రహిత వైద్యబీమా, పేద కుటుంబాలకు రూ.5 లక్షల కేసీఆర్ బీమా, సన్నబియ్యం, ఆసరా పింఛన్లను రూ.5016కు పెంపును మార్చి నుంచి దశలవారీగా అమలు చేస్తామని సభలో కేసీఆర్ ప్రకటించగానే ప్రజలు జయజయ ధ్వానాలు చేశారు. మరోపక్క గ్రామాల నుంచి పెద్దఎత్తున సంక్షేమ పథకాల లబ్దిదారులు, ముఖ్యంగా ఆసరా పించన్లు అందుకుంటున్న వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు సభకు తరలివచ్చి కేసీఆర్ చెప్పే మాటలను ఆసక్తిగా విన్నారు.

**జనగామ అభివృద్ధిపై సీఎం క్లారిటీ..**

ఒకప్పుడు తాగు నీటికి తండ్లాట..సాగునీరు లేక యువకులు వలసలు వెళితే ఊర్లలో వృద్ధులు మాత్రమే కనిపించే వారంటూ బచ్చన్నపేట సంఘటనను అటు సభా వేదికపై ప్రస్తావించిన కేసీఆర్ సాధించుకున్న తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన జనగామ జిల్లా ఇకపై గ్రోత్ సెంటర్‌గా మారబోతున్నదన్న సీఎం వ్యాఖ్యాలు రియల్ ఎస్టేట్, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక వర్గాలల్లో ఆశలు చిగురించాయి. 24 గంటలు నా వెంట ఉండే నీరటి కాడే మీ దగ్గరు ఉన్నడు రానున్న రోజుల్లో జనగామ ఎవరూ ఊహించని అభివృద్ధిని చూస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం సహా హైదరాబాద్–వరంగల్ కారిడార్‌లో ఉన్న జనగామ రాజధాని తర్వాత కీలకం కాబోతున్నదని, ఐటీ, పరిశ్రమలు, విద్యాసంస్థలు తరలివస్తాయి..హైదరాబాద్‌తోపాటు మరో 32 అభివృద్ధి కేంద్రాలు తయారవుతాయని స్వయంగా సీఎం స్పష్టం చేశారు.

# ఇంతటి ఆలయం ఎక్కడా చూడలేదు

- రామప్ప సుందరమైన ఆలయం
- శిల్పకళను చూసి ముగ్ధులైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ


రామప్ప ఆలయంలో పూజలు చేస్తున్న రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ

వెంకటాపూర్, అక్టోబర్ 18 : ప్రపంచ వారసత్వ కట్టడం రామప్ప దేవాలయం లాంటి ఆలయాన్ని ఎక్కడా చూడలేదని కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ అన్నారు. బుధవారం ములుగు పర్యటనకు రాగా ఆలయానికి వచ్చారు. అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ స్వాగతం పలికి రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం టూరిజం గైడ్ ద్వారా రామప్ప శిల్పకళ సౌందర్యం, చరిత్రను తెలుసుకున్నారు. తమ జీవితంలో రామప్ప లాంటి అతిసుందరమైన ఆలయాన్ని చూడలేదన్నారు. ఆలయాన్ని ఎన్ని సంవత్సరాలు కట్టారు? ఎంత మంది కట్టారని గైడ్‌ను అడుగగా సుమారు 40 సంవత్సరాలు, రామప్ప అనే ప్రధాన శిల్పి ఆధ్వర్యంలో 300 మంది శిల్పులు కట్టినట్లు గైడ్ వివరించారు. విదేశీయుల విగ్రహాలను చూపించగా వాటిని ఎందుకు చెక్కారని గైడ్‌ను అడుగగా ఆ రోజుల్లోనే కాకతీయ రాజులకు విదేశీయులతో వ్యాపార సంబంధాలు ఉన్నాయని చెప్పారు. నంది విగ్రహాన్ని రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ మూడు నిమిషాల పాటు చూసి ఫొటోలు, వీడియోలు మొబైల్‌లో బంధించుకున్నారు.

**సందర్శించినందుకు వీ ప్రకాశ్ ధన్యవాదాలు**

తన స్వగ్రామం పాలంపేట రామప్ప దేవాలయాన్ని సందర్శించినందుకు జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరమల్ల ప్రకాశ్‌రావు రాహుల్, ప్రియాంకకు కృతజ్ఞతలు తెలిపారు. అమెరికాలో ఉన్న ఆయన పార్టీలు వేరైనా రామప్పను సందర్శించినందుకు కృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు.


నగదును చూపిస్తున్న ఎస్సై వినయ్‌కుమార్

## చిన్నపెండ్యాలల్లో రూ.2 లక్షలు సీజ్

చిల్పూరు,అక్టోబర్ 18 : ఎన్నిల కోడ్ అమలు సందర్భంగా పోలీసులు చిన్నపెండ్యాలల్లో వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో రూ.2 లక్షలు పట్టుబడాయి. స్థానిక ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ ఆధారాలు లేకుండా చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన మండి రాజు రూ 2 లక్షలు తీసుకెళ్తున్న క్రమంలో డబ్బును సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు'

కరీమాబాద్, అక్టోబర్ 18: ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 18వ డివిజన్‌కు చెందిన బీజేపీ యూత్ నాయకులు వస్కుల అజయ్, వారి మిత్ర బృందం శ్రవణ్, రంజిత్, సందీప్ బుధవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నన్నపునేని మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బీజేపీపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారని విమర్శించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-320501

**కావలెను**

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్ : 7995675525 NTW-315286

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438. NT-320354

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**DOCUMENT MISSING**

I, R. Chandra Shekar S/o Mallaiah R/o H.No. 15-4-331, SVN Road, Warangal. My Original Registered Doc.No. 322/2011 Date 8-9-2011 is Missing While i was travelling on Bike from Vijaya Talkies to Padmakshi Temple Road. I am unable to trace. So can found it Please Call
9848073479

**CHANGE OF NAME**

I, MOHMAD RAMZAN, S/O. MOHMAD ANKOOS, AGE: 53 Yrs. R/o. H.No. 2-11-93, Mahatmanagar Colony, Gopalpur, Hanamkonda, Warangal Urban, T.S. I have changed my name from MOHMAD RAMZAN (Old) to MOHAMMED RAMJAN (New) as per Affidavit should be consider for all purpose & my records.
- MOHAMMED RAMJAN

**CHANGE OF NAME**

★I, ABDUL WAJID PASHA, S/o. Abdul Khader, R/o. 11-23-1473, Deshaipet Road, L.B.Nagar, Warangal, TS. Changed My Name as SHAIK ABDUL WAJID S/o. Shaik Abdul Khadar. NT-320701

★I, KHAJA SYED SAYEED, S/o. Syed Hameed, R/o. 1-9-645, Police Colony, Basith Nagar, Subedari, Hanumakonda, TS. Changed My Name as SYED KHAJA SAYEED. NT-320701

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-315036

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565